నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

సోమవారం 6 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 6, 2023 | NALGONDA | పేజీలు PAGES : 12



# చేపలే చేపలు

## స్వరాష్ట్రంలో పెరిగిన మత్స్య సంపద



**తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత వృత్తిదారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది.** మత్స్యకారులకు జీవనోపాధి కల్పించేందుకు నీలి విప్లవానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల్లో పూడిక తీసింది. ఎక్కడికక్కడ చెక్‌డ్యామ్‌లు నిర్మించింది. దాంతో జలవనరులు పెరిగి చేపల పెంపకానికి అడుగులు పడ్డాయి. 2016 సంవత్సరం నుంచి మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించి ఏటా చెరువులు, జలాశయాల్లో విడుదల చేస్తున్నది. సూర్యాపేట జిల్లాలో 848 చెరువులు ఉండగా 578 చెరువుల్లో ప్రతి సంవత్సరం 243.81 లక్షల చేప పిల్లలను పోస్తున్నది. 140కి పైగా మత్స్య సహకార సంఘాల ద్వారా 15,847 మంది మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారు. ఏటా 520 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతుండగా స్థానికంగా విక్రయించడమే కాకుండా హైదరాబాద్ తదితర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. రాష్ట్ర సర్కారు మత్స్యకారులకు సబ్సిడీపై వాహనాలు, వలలు, బోట్లు అందించడంతోపాటు బీమా సౌకర్యం కల్పించడంతో వారి జీవితాల్లో వెలుగులు నిండాయి.

– తిరుమలగిరి, నవంబర్ 5

**మిషన్ కాకతీయ ఫలితంగా చెరువుల్లో పుష్కలంగా నీరు**

**ఏటా ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తున్న ప్రభుత్వం**

**సబ్సిడీపై వాహనాలు, బోట్లు, వలలు అందజేత**

**సూర్యాపేట జిల్లాలో 578 చెరువుల్లో చేపల పెంపకం**

**15,847 మంది మత్స్యకారులకు ఉపాధి**

**ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే స్థాయికి చేపల ఉత్పత్తి**

**ఆర్థిక పురోభివృద్ధి సాధిస్తున్న మత్స్యకారులు**

4లో..

## అభివృద్ధే నా ఆశయం.. మరోసారి ఆశీర్వదించండి



చిట్యాల : ఆరెగూడెం ఎన్నికల ప్రచారంలో నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు బొట్టుపెట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

**కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ చీకటి రోజులే**

**ఎవరెన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్‌దే విజయం**

**ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి**

IVలో..



దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

## పనిచేసే ప్రభుత్వానికి అండగా ప్రజలు

**దేశానికే ఆదర్శంగా సీఎం కేసీఆర్ పాలన**

**బీఆర్ఎస్ వెంటే సబ్బండ వర్గాలు**

**దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

**వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరికలు**

8లో..

## దివ్యాంగులకు భరోసా సీఎం కేసీఆర్

**బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పింఛన్ రూ.4 వేలకు పెంపు**

**విపక్షాల మాయమాటలు నమ్మొద్దు**

**దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**

3లో..



నల్లగొండలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, వేదికపై బీఆర్ఎస్ నేత చకిలం అనిల్‌కుమార్, ఇతర నాయకులు



హాలియా : బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, పక్కన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

## బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి

ఎమ్మెల్యేగా, మంత్రిగా జానారెడ్డి చేసిందేమీ లేదు

**కాంగ్రెస్, బీజేపీ ప్రలోభాలను తిప్పికొట్టాలి**

**గడపగడపకూ బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలి**

**బూత్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి**

6లో..